డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com

గ్రహాలు-పదార్థాలు

భవిత

గ్రహకాంతుల ప్రభావం మనుష్యులపై ఉండడం గమనిస్తున్నాం. జాతకాలు, గోచారాలు మొదలైన వాటి ద్వారా తమ భవిష్యత్తును తెలుసుకునే ప్రయత్నం మనుష్యులు చేస్తున్నారు. ఈ గ్రహాల ప్రభావం పశుపక్ష్యాదులపైన, నిర్జీవ పదార్థాలపైన ఉంటుందా? అనేది ఒక ప్రశ్న. పశువులకీ పక్షులకీ చైతన్యంతో పాటు కదలికలు కూడా ఉంటాయి. కోపతాపాలు ఉన్నాయి. కాబట్టి వాటిపై కూడా ఈ ప్రభావాలు ఉంటాయనడం సమంజసమే. వాటికి సుఖదుఃఖాలు యజమానుల ప్రేమానురాగాలు గొడ్డొచ్చిన వేళ మొదలైన అదృష్టాలు ఉన్నట్లు అనుభవం తెలుపుతోంది.

రెండవ వర్గం చైతన్యమున్నా కదలికలు లేని వృక్షాలు . వాటిపై కూడా గ్రహాల ప్రభావం ఉందనక తప్పదు. సూర్యకాంతి లో ఉన్న ఏడు రంగులు ఏడు గ్రహాలకు ప్రతీకలు. ఆ కాంతి కిరణజన్య సంయోగ క్రియ ద్వారా వృక్ష జాతులలో హరితకణాల ఉత్పత్తికి, ఎదుగుదలకు కారణమవుతోంది. విశేషించి ఆయా వృక్ష జాతుల్లో కొన్ని కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. గ్రహాల ప్రభావం ఆయా ప్రత్యేక లక్షణాలను అందిస్తోందనవచ్చు లేదా గ్రహ ప్రభావాల్లోని ప్రత్యేక లక్షణాల ద్వారా వృక్ష జాతుల వర్గీకరణ సామాన్య లక్షణాల పోలిక ఆ గ్రహ ప్రభావాలను గుర్తించటానికి కారణమవుతున్నాయి. విశేషించి కాంతి వృక్షంగా, వృక్షం ఆహారంగా, ఆహారం శరీరంగా, మనసుగా రూపొందుతున్నందువలన గ్రహ ప్రభావాలు వ్యక్తులలో త్వరత్వరగా మార్పులను కలిగిస్తున్నాయి. ఈ కోణంలో ఆలోచించినప్పుడు గ్రహకాంతులకు వృక్ష జాతులు వాహకాలు అనకతప్పదు.

గ్రహాల దుష్టకిరణాల ద్వారా వ్యక్తిలో ఏర్పడే శారీరక, మానసిక రుగ్మతలకు గ్రహాల మంచి కిరణాల ద్వారా వృద్ధి చెందిన వృక్ష జాతులు ఔషధాలవుతాయి అనేది జ్యోతిర్వైద్య సిద్ధాంతం. వ్యక్తి తగిన ఆహారాన్ని తీసుకోవాలి అని భగవద్గీత వచనం. ఆయుర్వేద సిద్ధాంతం జ్యోతిశ్శాస్త్ర సంప్రదాయం ఉపనిషోద్ఘోష. ఈ తగిన అనే పదం చాలా విలువ కలిగి ఉంది. వేదాంతపరంగా మితమైన సాత్వికాహారం ఆయుర్వేదపరంగా వ్యక్తి శరీరానికి తగిన పౌష్టికాహారం అనే అర్థాలు చెప్పినా జ్యోతిర్వైద్యపరంగా వ్యక్తి దశకు గ్రహమిచ్చిన లోపాన్ని పూరించే ఆహారమని చెప్పాల్సి ఉంది. ఈ కోణంలో ఆలోచన చేసినప్పుడు జ్యోతిర్వైద్యం ఆయుర్వేదం కంటే భిన్నమైన సమగ్రతను, ప్రత్యేకతను నిలుపుకుంటోంది.

'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సంప్రదాయం ప్రసిద్ధమైనది. వాస్తు శాస్త్ర విద్య ఈశాన్యాన ఉన్న నుయ్యి, తూర్పున ఉన్న స్నానగృహం, ఇంట్లో ఈశాన్యాన ఉన్న పూజాగృహం, ఆగ్నేయాన ఉన్న వంటిల్లు బాలభానుని లేతకిరణాల వల్ల ఆరోగ్యాన్ని పెంచుతాయి. సౌర స్నానాల పేరిట ఆరోగ్యం సాధిస్తున్నారు. ఉదయకాంతి శరీర ఆరోగ్యానికి చాలా మంచిదని కొత్త వైద్య ప్రక్రియ కూడా రూపొందుతున్నది. ఉదయాన సంధ్యావందనం, సూర్య నమస్కారాలు, ఉదయకాలపు నడక ఆరోగ్యవంతుల మంచి అలవాట్లు. సూర్యుని కాంతిని ప్రత్యేక అద్దం ద్వారా అనారోగ్య ప్రదేశంలో ప్రసరింపజేసి ఆనారోగ్యాన్ని నివారించే పద్ధతిని రష్యన్ శాస్త్రవేత్తలు నిరూపించారు. వేర్వేరు రోగాలకు వేర్వేరు రంగుటద్దాల ద్వారా సూర్యకాంతిని ప్రసరింపజేసి అనారోగ్యాలను నివారింపచేసే కలర్ థెరపీ ప్రసిద్ధి చెందుతోంది.

రవికి సంబంధించిన ధాన్యం, గోధుమలు, గోధుమ పాలు, గోధుమ గడ్డి రసం పలువిధాలైన అనారోగ్యాలను నివారిస్తున్నట్టుగా శాస్త్రవేత్తలు వక్కాణించారు. ఎముకలకు అధిపతి రవి. ఆ ఎముకలలోని లోపాలను పగడం ద్వారా పూరించడం ఫ్రాన్స్ శాస్త్రజ్ఞుల కృషి ఫలితం. జ్యోతిశ్శాస్త్ర రీత్యా పగడం రవికి చెందిన అల్పమూల్య రత్నం. ఇలా రవి లక్షణాలు గల పదార్థాలు రవి ప్రభావం వలన జనించిన రోగాలన్నీ నయం చేస్తున్నాయి. కాల్షియంకు ముత్యపు చిప్పలకు, ముత్యాలకు, మంచి గంధానికి, లవణానికి అధిపతి చంద్రుడు. మనస్సు కు చంద్రుడధి దేవత. రక్తంలోని తెల్ల రక్తకణాలకు చంద్రుడే అధిపతి. శరీరంలోని కాల్షియం లోపించినపుడు ముత్యపు భస్మం ముందుగా తీసుకోవాలంటుంది ఆయుర్వేదం. పూర్వపు రాజులు ముత్యపు సున్నం తాంబూలంలో వాడుకున్నారు. శరీరంలోని రక్తవేగం పెంచడానికి లవణం ఉపయోగపడుతుంది. ప్రేమ, కోపం, ఉద్వేగం బొమ్మా బొరుసులు. ఆ ఉద్వేగాన్ని పెంచే లక్షణం లవణంలో ఉంది. ఆ ప్రేమకు కూడా చంద్రుడే అధిపతి. అదే లవణాన్ని సూక్ష్మీకరించి (నేట్రంమూర్) ముందుగా వాడితే ఉద్వేగాన్ని రక్తపోటును తగ్గిస్తోంది. మంచి గంధం రాసుకుంటే చల్లదనం ఇస్తుంది. వెన్నెల ఆ లక్షణం కలదే. ముత్యం ధరిస్తే మనసు ప్రశాంతిని పొందుతుందని జ్యోతిశ్శాస్త్ర సాంప్రదాయం. ఎర్ర రక్త కణాలకు, రక్త చందనానికి, ఎముకలలోని మజ్జకు, తుప్పగల ఇనుముకు, ప్రణాలకు, దెబ్బ సెప్టిక్ అవ్వడానికి, బెల్లంలోని ఐరన్‌కు అధిపతి కుజుడే.

(ఇంకా ఉంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..... పుట్టిన తేదీ : .....
పుట్టిన సమయం : ..... పుట్టిన వూరు (మండలం) : .....
ప్రశ్న : .....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com